క్లుప్తంగా

బీజేపీ జనగామ అసెంబ్లీ స్థానం కోసం సంపత్ దరఖాస్తు



రఘునాథపల్లి: మండలంలోని నిడిగొండ గ్రామానికి చెందిన బీజేపీ రజక సంఘం సెల్ రాష్ట్ర కన్వీనర్ కొన్నె సంపత్ జనగామ బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కోసం గురువారం పార్టీ నాయకులతో కలిసి హైదారాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టికెట్ కోసం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడంతో పాటు పార్టీ నేత, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను కలిసి జనగామ టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఆయన వెంట బీజేపీ నాయీబ్రాహ్మణ సెల్ స్టేట్ కన్వీనర్ వికాస్, రాష్ట్ర నాయకుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి బీజేపీ అభ్యర్థిత్వం కోసం సోమన్న..

కొడకండ్ల: పాలకుర్తి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిత్వం కోసం మండలకేంద్రానికి చెందిన మోడపల్లి సోమన్న గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. గత ఇరవై ఏళ్లుగా బీజేపీ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ వివిధ పదవులు నిర్వర్తించిన ఆయన ప్రస్తుతం జిల్లా బీజేపీ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. యువతకు పార్టీ చేయూతనందించే క్రమంలో తనకు అవకాశం కల్పిస్తుందనే విశ్వాసం ఉందని, తన సేవలను గుర్తిస్తుందనే నమ్మకం ఉందన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఉపేందర్ పాల్గొన్నారు.

బియ్యం అందజేత

బచ్చన్నపేట: కట్కూర్‌కు చెందిన ఒగ్గు కొమురయ్య కూతురు వివాహానికి సర్పంచ్ మూసిని సునీత 50 కిలోల బియ్యం గురువారం అందజేశారు. నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు.

తిమ్మంపేటలో..

జఫర్‌గఢ్: తిమ్మంపేటకు చెందిన ఎల్లంపల్లి ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్ 50 కేజీల బియ్యాన్ని గురువారం అందజేశారు. సొసైటీ డైరెక్టర్ నాగరాజు, నూకల మల్లేష్ యాదవ్, కుంబోజి శ్రీనివాస్ పాల్గొన్నారు.

విరాళం



బచ్చన్నపేట: మండల కేంద్రంలోని రజకుల ఆరాధ్య దైవమైన మడేలయ్య ఆలయ నిర్మాణానికి సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి రూ.50వేల విరాళాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

కొడకండ్ల: మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన యువజన సంఘాల నాయకులు పాక సంతోష్, సోమారపు శోభన్, వల్లూరి యాదగిరి, శీలం సతీష్‌ల ఆధ్వర్యంలో యువకులు గురువారం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్‌నాయక్, యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల యాకేష్‌యాదవ్ పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

జనగామ రూరల్: ఈనెల 19 నుంచి 21 వరకు తమిళనాడులోని నమక్కల్ జిల్లాలో (ఆర్మ్) అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ మహాసభలు జరుగుతాయని టీజీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గణేష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంఘం కార్యాలయంలో టీజీఎస్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. చందు, విష్ణు, కళ్యాణ్, సాయికుమార్, వెంకటేష్, అజయ్ పాల్గొన్నారు.

బైక్ చోరీ

బచ్చన్నపేట: మండల కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌ను చోరీ చేసిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. బచ్చన్నపేట శివారు ఎద్దుగూడెం గ్రామానికి చెందిన ఎద్దు ప్రవీణ్ బచ్చన్నపేటలో కిరాణ సామాను కొనుగోలు చేయడానికి వచ్చి బైక్‌ను పక్కకు ఆపి దుకాణానికి వెళ్లాడు. అదే అదునుగా భావించిన దుండగుడు ఆ బైక్‌ను తీసుకొని పారిపోయాడు. దుండగున్ని పలువురు వెంబడించినా దొరకలేదు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు పలు గ్రామాల్లో సీసీ పుటేజీలను పరిశీలిస్తున్నారు. అందరూ తమ వాహనాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

సోమేశ్వరుడికి పల్లకీ సేవ..



పాలకుర్తి టౌన్: కృష్ణాష్టమిని పురస్కరించుకుని శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయం నుంచి స్వామి వారి ఉత్సవ మూర్తులతో పల్లకీ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, సర్పంచ్ యాకాంతరావు, పెద్దగొల్ల సోమన్న పాల్గొన్నారు.



చిల్పూరు: బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయంలో..



లింగాలఘణపురం: వేణుగోపాలస్వామి ఆలయంలో..





చిల్పూరు/పాలకుర్తి: వేషధారణలో మహల్య, మాన్వి

ఘనంగా కృష్ణాష్టమి

జిల్లా వ్యాప్తంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలలో అలరించారు. లింగాలఘణపురం మండలంలోని నెల్లుట్ల వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహించిన కృష్ణుడి డోలాహరణంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే చిల్పూరుగుట్ట బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావుల సమక్షంలో కృష్ణాష్టమి వేడుక నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



జనగామ: శ్రీమత్‌భగవద్గీతాశ్రమంలో కృష్ణాష్టమి వేడుకలు



కృష్ణుడి వేషధారణలో చిన్నారి



జనగామ: కురుమవాడ అంగన్‌వాడీలో వేడుకలు



తరిగొప్పులలో..



జనగామ రూరల్: వేడుకల్లో ఎంపీపీ కళింగరాజు



బచ్చన్నపేటలో..

స్వయం ఉపాధి కల్పనకు కృషి

దేవరుప్పుల: నిరుద్యోగ సమస్య రాకుండా స్వయం ఉపాధి కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీటీసీ పానుగంటి గిరి అన్నారు. గురువారం మండలంలోని పెద్దమడూరులో హనుమాన్ చెరువులో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన చేప పిల్లలను వదిలారు. పోరాడి సాధించుకున్న స్వరాష్ట్ర తెలంగాణలో సీఎం కేసీఆర్ సారథ్యంలో సబ్బండ కుల వృత్తులకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేష్, పీఏసీఎస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బోనగిరి నర్సింహ్మలు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బోనగిరి మారయ్య, మునుగొండ రాములు, పెండల సాయిలు, ముత్యాల యాదయ్య, బుచ్చిబాబు, ముదిరాజ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



చెరువులో చేపపిల్లలను వదులుతున్న ఎంపీటీసీ

సభను విజయవంతం చేయాలి

రఘునాథపల్లి: జిల్లా కేంద్రంలోని ఎస్ఎంఆర్ గార్డెన్‌లో ఈ నెల 9న నిర్వహించనున్న సేవాలాల్‌సేన 9వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు అంగోత్ మోతిలాల్ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం సేవాలాల్ సేన ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆయన సంఘం నాయకులతో కలిసి ఆవిర్భావ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ మా తండాలో మా రాజ్యం–మేమెంతమందిమో మాకంత వాటా అనే నినాదంతో 8 ఏళ్లుగా సేవాలాల్ సేన ఏర్పడి సుదీర్ఘ పోరాటం చేస్తుందన్నారు. హక్కుల సాధనకు ఏకతాటిపై ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు. సేవాలాల్‌సేన జిల్లా విద్యార్థి సంఘం నాయకులు గుగులోతు నరేందర్, నరేష్, అంగోత్ రమేష్, గుగులోత్ రమేష్, వీరన్న పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కమ్యూనిటీ భవనాలకు నిధులు



కడియం, జెడ్పీ చైర్మన్‌తో నాయకులు

చిల్పూరు: కుల సంఘాల వారికి తన నిధుల నుంచి కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. గురువారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డిలను చిల్పూరు మండల పల్లా యువసేన నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. చిల్పూరు సర్పంచ్ రాజ్‌కుమార్, పల్లా యువసేన జిల్లా నాయకులు కేశిరెడ్డి రాకేష్‌రెడ్డి, మారేపల్లి శ్యాంకుమార్‌రెడ్డి, నారగోని రాజు, రవిచంద్ర, డిష్ వెంకన్న, ఎడ్ల ప్రశాంత్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మెడికో వైష్ణవికి 'బాలయేసు' అభినందనలు



విద్యార్థిని అభినందిస్తున్న టీచర్

దేవరుప్పుల: మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో ఉన్నత విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థిని బిట్ల వైష్ణవి(దేవరుప్పుల) ఇటీవల నీట్‌లో ప్రతిభ కనబర్చి మంచిర్యాల మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ విభాగంలో ప్రవేశం సాధించడంపై అభినందనలు తెలిపారు. గురువారం ఆ పాఠశాలలో కరస్పాండెంట్ బ్రదర్ జేసు రాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు జ్ఞాపికను ఇచ్చి సత్కారం చేశారు. ఈ సందర్భంగా జేసురాజు మాట్లాడుతూ క్రమశిక్షణ, నిర్దేశిత లక్ష్యసాధనతో చదివితే తల్లిదండ్రుల కలలు సాకారం చేయడం సులభతరమన్నారు. ఉపాధ్యాయులు ఖాజా, మదన్‌మోహన్, మహేష్, పాషా, మాధవి, అనిత, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

మిత్రుల చేయూత

చిల్పూరు: చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన గడ్డమీది ఎల్లయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా తనతో 1999 10వ తరగతి చదివిన మిత్రులు రూ.12,500 గురువారం ఆర్థికసాయం అందజేసి ఆదుకున్నారు. పూర్వ విద్యార్థులు భూక్య శ్రీనివాస్, ఆళ్లపల్లి శ్రీనివాస్, రంజిత్, సత్యనారాయణ, పేరాల రవి, నారాయణగిరి రాజు, గట్టు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

మంత్రి ఎర్రబెల్లి క్షమాపణ చెప్పాలి

బీజేపీ నాయకుల డిమాండ్

పాలకుర్తి/ పాలకుర్తి టౌన్: వ్యక్తిగత ప్రచారం, ఓట్ల ధ్యాసతో హిందూ ధర్మాన్ని అవమానపరిచిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బేషరతుగా హిందువులకు క్షమాపణ చెప్పాలని బీజేపీ ఉమ్మడి వరంగల్ శిక్షణ తరగతుల కన్వీనర్ పాకనాటి దామోదర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ డిమాండ్ చేశారు. గురువారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మిడిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని వారు పరిశీలించారు. హిందూ ధర్మాన్ని, ఆగమశాస్త్రాన్ని అవమానపరిచే విధంగా శ్రీరాముడికి ఎడమ వైపున ఉండాల్సిన సీతమ్మ వారిని కుడివైపున ప్రతిష్ఠించడం శోచనీయమన్నారు. పునఃప్రతిష్ఠ సందర్భంగా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ధ్వజస్తంభం మూడు ముక్కలుగా విరిగిపోయిందన్నారు. విరిగిపోయిన స్తంభం ముక్కలను మరుగుదొడ్ల పక్కన పడేయడం దారుణమన్నారు. ఓట్లు, ప్రచారం కోసం కక్కుర్తి పడ్డ మంత్రి అలసత్వం కారణంగా పవిత్ర వల్మిడి ఆలయం అపవిత్రం అయిందని, ఆగమ పండితులతో ఆలయ సంప్రోక్షణ నిర్వహించాలని అన్నారు.



వల్మిడి ఆలయాన్ని సందర్శించిన నాయకులు

ఝాన్సీరెడ్డి, తిరుపతిరెడ్డి వర్గీయుల పోటాపోటీ ర్యాలీలు



పాలకుర్తి టౌన్: ర్యాలీ నిర్వహిస్తున్న తిరుపతి రెడ్డి వర్గం



ర్యాలీ నిర్వహిస్తూన్న ఝాన్సీరెడ్డి వర్గం

పాలకుర్తి టౌన్: కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ హాత్‌సే హాత్ జోడో యాత్ర ఏడాది పూర్తి కావడంతో ఎన్ఆర్ఐలు, ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి, హనుమాండ్ల ఝాన్సీరెడ్డిల వర్గీయులు వేర్వేరుగా ర్యాలీలు నిర్వహించారు. తొలుత తిరుపతిరెడ్డి వర్గీయులు రాజీవ్ చౌరస్తా నుంచి గుడివాడ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న టీపీసీసీ ఆర్ఆర్ఐ సెల్ కన్వీనర్ తిరుపతి రెడ్డి మాట్లాడారు. రెండు వర్గాలకు చెందిన నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, వీరారెడ్డి దామోదర్ రెడ్డి, గంగసాని రాజేశ్వర్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జఫర్‌గఢ్: మండల కేంద్రమైన జఫర్‌గఢ్ గ్రామానికి చెందిన బైరి నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రఘునాథపల్లి: మండల కేంద్రానికి చెందిన పేర్నె చిన్నవీరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. సమాచారం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదాసు వెంకటేష్ పార్టీ నాయకులతో కలిసి మృతుడి కుమారుడు వీరేష్‌ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ

లింగాలఘణపురం/కొడకండ్ల/బచ్చన్నపేట/తరిగొప్పుల/జఫర్‌గఢ్/రఘునాథపల్లి/స్టేషన్‌ఘన్‌పూర్/చిల్పూరు: జిల్లా వ్యాప్తంగా గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర గురువారంతో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపులో భాగంగా మండల కేంద్రాల్లో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



లింగాలఘణపురం: ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



కొడకండ్ల: బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



తరిగొప్పులలో..



స్టేషన్‌ఘన్‌పూర్‌లో..



బచ్చన్నపేటలో..

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రజలు ఆశీర్వదించి అవకాశం ఇస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు వడ్లకొండ పరశురాములు అన్నారు. డివిజన్‌కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఘన్‌పూర్ నియోజకవర్గం 1978 నుంచి ఎస్సీ రిజర్వ్‌డ్‌గా ఉందని, నాటి నుంచి నేటి వరకు పాలకులకు నియోజకవర్గ అభివృద్ధి పట్టడం లేదన్నారు. ప్రజలు ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని,కొత్తవారికి అవకాశం ఇవ్వాలని, రానున్న ఎన్నికల్లో తాను స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తానని, ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. బదావత్ రాంధన్, బిక్షపతి, రవీందర్, మహేందర్, అశోక్, మహేష్, అలీమ్, ప్రవీణ్, నరేష్, సదానందం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పరశురాములు

ఉన్నత చదువులకు ఆదుకోండి

నర్మెట: మండల కేంద్రానికి చెందిన గొర్రె అభిషేక్ భువనేశ్వర్‌లో ఎంబీబీఎస్‌లో సీటు సంపాదించాడు. ఈ అభిషేక్ ఎంబీబీఎస్ చదువుకోవడానికి తగిన స్తోమత లేక పోవడంతో పలువురు దాతల సహాయాన్ని కోరుతున్నారు. కట్ల తార, రాములు దంపతుల కుమారుడు కడు పేదరికంలో పుట్టి ఉన్నత చదువులను చదవాలే కోరికతో మెడిసిన్‌లో ర్యాంకును సాధించాడు. వారి స్తోమతకు తగ్గట్టుగా ఇప్పటి వరకు రూ.3 లక్షల వరకు చదువులకు ఖర్చులను పెట్టారు. ఆపై ఉన్నత చదువులను చదవడానికి పలువురు దాతలు సహకరించాలని కోరారు. విరాళాలను అందించే దాతలు 9441678551, 9490380084 నెంబర్‌లకు డబ్బులను పంపించాలని కోరారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై రాస్తారోకో

రఘునాథపల్లి: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం రఘునాథపల్లి బస్టాండ్ వద్ద రాస్తారోకో చేశారు. రాస్తారోకోతో వాహనాలు బారులు తీరడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి సీపీఎం నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు మాట్లాడుతూ ప్రజలకు విద్య, వైద్యం ఉచితంగా అందజేయాలని, ఔట్ సోర్స్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని, పేదలపై భారం మోపుతూ కార్పొరేట్లకు రూ.లక్షల కోట్లు రాయితీలు ఇచ్చే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాస్తారోకోలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, మైలారపు వెంకటేశ్వర్లు, కాసాని పుల్లయ్య, తోటకూరి నరేష్, గొలనుకొండ చక్రపాణి, కడారి ఐలయ్య, పులిగిల్ల రాజు, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి: ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఐక్య పోరాటాలు చేస్తున్నామని సీపీఎం జిల్లా నాయకుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్యలు అన్నారు. గురువారం రాజీవ్ చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. నాయకులు సోమ సత్యం, సోమ అశోక్, బెల్లి సంపత్, ముస్కు ఇంద్రారెడ్డి, సోమన్న, పనికిరాజు తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గురువారం మండలంలో సీపీఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. సీపీఎం జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. సీపీఎం మండల కమిటీ సభ్యుడు దేవదానం, శంకరయ్య, మబ్బు ఉప్పలయ్య, వెంకటేశ్, కడారి శ్రీనివాసు, నల్ల కుమార్, కె.ఉప్పలయ్య, సుధాకర్, బిక్షపతి, రమేష్, యాకయ్య, మీనా, లత, సుశీల తదితరులు పాల్గొన్నారు.



రఘునాథపల్లి: రాస్తారోకో చేస్తున్న నాయకులు



పాలకుర్తిలో..

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

స్టేషన్‌ఘన్‌పూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు చేసిన హామీలను విస్మరిస్తూ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కొడెపాక యాకయ్య, గట్ల మల్లారెడ్డి, దైద రాములమ్మ, చిలుముల భాస్కర్, పాలాసు పరమేష్, కుమార్ పాల్గొన్నారు.

వర్షాలకు కూలిన ఇల్లు

జనగామ: రెండు రోజులుగా కురిసన వర్షాలకు పట్టణంలోని 13వ వార్డుకు చెందిన ముదిగొండ సత్తెయ్య ఇల్లు గురువారం కూలిపోయింది. వర్షానికి ఇంటి గోడలు తడిసి ముద్దగా మారడంతో, ప్రమాదాన్ని పసిగట్టి సత్తెయ్య కుటుంబ సభ్యులు బయటకు వచ్చిన తర్వాత కూలి పోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఇంట్లో సామగ్రి పూర్తిగా మట్టిపాలు కావడంతో ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు. అలాగే డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వార్డు కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళరాజు వారిని పరామర్శించారు.



కూలిన ఇంటి ఎదుట బాధితుడు